# అభివృద్ధి చూసి మరోసారి ఆశీర్వదించండి

• ఓల్డ్‌బోయిన్‌పల్లి రోడ్‌షోలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 18 : కూకట్‌పల్లి నియోజకవర్గం అప్పుడెట్లుండే ఇప్పుడెట్లుంది... అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి.. అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. మహిళా కళాకారుల నృత్యాలు ఎంతగానో ఆకర్శించాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గులాబీ తలపాగాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రియదర్శిని హోటల్, అలీ కాంప్లెక్స్, మల్లికార్జునకాలనీ, కళింగ ఎన్‌క్లేవ్, ఆర్ఆర్‌నగర్, హెచ్ఎఎల్‌పార్క్ నుంచి హస్మత్‌పేట చౌరస్తా వరకు 6 వేలమందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాను.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక, ఐటీశాఖల మంత్రి కేటీఆర్‌ల అండదండలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకటే..**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకటి తప్పదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో వారానికి రెండు రోజులు పవర్‌హాలిడేలు ఉండేవని ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నగరంలో అల్లర్లు తప్పవన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు కనబడని వారు కులాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఏనాడైనా కనిపించాడా? సమస్యలు పరిష్కరించాడా..? అభివృద్ధి పనులు చేశాడా? అని ప్రశ్నించారు. పని చేసే వారిని గుర్తించండి ఆదరించండి.. అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నరేందర్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, కర్రె లావణ్య, రాజేశ్వరీ, లలితలతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**స్థిరమైన నాయకత్వం.. మెరుగైన అభివృద్ధి...**

60 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదిన్న రేండ్లలో చేసి చూపించానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి వారు ఇంటింటి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. స్థిరమైన నాయకత్వంతోనే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

శివాలయం రోడ్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

**మాధవరం గెలుపే అభివృద్ధికి మలుపు..**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే అభివృద్ధికి మలుపు.. అని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శనివారం పతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయం రోడ్డు పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా ఎన్నికల కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం చేసిన అభివృద్ధి పనులే ఆయననుగెలిపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కంచి భిక్షపతి, తిరుపతి, బస్వరాజ్, నర్సింహ, సురేందర్‌నాయుడు, సందీప్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే పట్టం కట్టండి..

• కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 18 : పదేండ్లలో కేపీహెచ్‌బీ కాలనీ విశేష అభివృద్ధి సాధించిందని, అభివృద్ధిని కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటెయ్యాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రజలను కోరారు. శనివారం ఎమ్మెల్యే కృష్ణారావు గెలుపు కోసం కేపీహెచ్‌బీ కాలనీలో కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో కాలనీలు, బస్తీల్లో సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని, మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

**ఇంటింటికీ సంక్షేమ ఫలాలు :**
**– కార్పొరేటర్ శిరీషాబాబూరావు**

సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు అన్నారు. శనివారం ప్రగతినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

**మాధవరం సమస్యలను పరిష్కరించారు..**
**– కార్పొరేటర్ మహేశ్వరి**

బేగంపేట్ : దశాబ్దాల కాలంగా బేగంపేట్ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిష్కరించారని కార్పొరేటర్ మహేశ్వరి అన్నారు. శనివారం బేగంపేట్ డివిజన్‌లోని అల్లంతోట బావి, శ్యాంలాల్, తాతాచారి కాలనీలో ఆయనకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, నరేష్, పేపర్‌శ్రీను, సీ సత్యనారాయణ, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



తాతాచారికాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు

ప్రగతినగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు, నేతలు

కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు

**మూసాపేటలో...**

మూసాపేట : మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మూసాపేట యాదవబస్తీ, పాండురంగానగర్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ సత్యనారయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తిరుపతి, రవీందర్, చున్నూపాషా, రాజ్‌కుమార్, నాని పాల్గొన్నారు.

మూసాపేట యాదవబస్తీలో ప్రచారం చేస్తున్న తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు

## బీఆర్ఎస్‌లో చేరికలు..

ఎమ్మెల్యే మాధరవం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇందిరాగాంధీ పురానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మోతీనగర్ బీజేపీ నాయకుడు ఐలయ్య యాదవ్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 18 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీ పురానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అదిల్, నసీర్‌ఖాన్‌తో పాటు వారి అనుచరులు 50 మంది, మోతీనగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఐలయ్య యాదవ్‌తో పాటు 25 మంది ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## 'అమోర్'లో వైద్యులకు వర్క్‌షాప్

సదస్సులో పాల్గొన్న డాక్టర్లు ఆర్.గోపీనాథ్, కిశోర్‌బీరెడ్డి, తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 18: కూకట్‌పల్లిలోని అమోర్ వైద్యశాలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ సాకారంతో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 100 మంది వైద్యులకు వైద్యశాస్త్రంలో అధునాత పద్ధతులపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌ను ఈఎస్ఐ వైద్యశాల ఎనస్తియాలజీ క్రిటికల్ కేర్ విభాగాధిపతి ఆర్.గోపీనాథ్, అమోర్ వైద్యశాల సీఎండీ కిశోర్‌బిరెడ్డి, క్రిటికల్ కేర్ విభాగాధిపతి జె.శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. ప్రమాదాలకు గురైన, తీవ్ర అనారోగ్యంతో వైద్యశాలకు వచ్చిన రోగిని సూక్ష్మంగా పరీక్షించి సరైన చికిత్స అందించాలన్నారు. సదస్సులో దక్షిణ భారత రాష్ట్రాల వైద్యులు పాల్గొనగా 25 మంది ఫ్యాకల్టీ నిపుణులతో హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్, అల్ట్రాసౌండ్, ఎకో వంటి పరీక్షల నిర్వహణ, కాలేయం, మూత్రపిండాలు, గుండె, పేగులను మరింత మెరుగ్గా రిసిపిటేషన్ చేయడం ఎలా? అన్నవిషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## మాధవరం హ్యాట్రిక్ విజయం ఖాయం

అల్లాపూర్,నవంబర్18 : కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయం ఖాయమని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం ధీమా వ్యక్తం చేశారు. శనివారం డివిజన్ పరిధిలోని లక్ష్మినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి ఓటు అభ్యర్థించారు.

## మాధవరానికే మా మద్దతు..

బీఆర్ఎస్ కూకట్‌పల్లి అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ 630 ఎల్ఐజీ ఫ్లాట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు చావా రవి, పెద్ది రాజు, సత్తిబాబు, శరత్‌బాబు, సంతోష్, సిద్దు, వెంకటయ్య, సుధీర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ